**2024(1) THCR**
**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్**

**గౌరవనీయ న్యాయమూర్తి కె. సురేందర్**

**క్రిమినల్ పిటిషన్ నెం. 5047/2021**

**తీర్పు తేదీ 09-01-2024**

**సయ్యద్ అహ్మద్**

**వర్సెస్**

సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, కొత్తూరు పోలీసు స్టేషన్,
తెలంగాణ రాష్ట్రం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్

**ఉత్తర్వు:**

1. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, షాద్ నగర్ కోర్టులోని C.C.No.147/2018 లో పిటిషనర్/ఎ1 పై IPC సెక్షన్లు 272, 278 మరియు 420 కింద నేరాలకు సంబంధించి విచారణను రద్దు చేయడానికి ఈ క్రిమినల్ పిటిషన్ దాఖలు చేయబడింది.

2. ప్రాసిక్యూషన్ కేసు ఏమిటంటే, తేదీ 19.12.2015 న, కొత్తూరు సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సిద్దాపూర్ గ్రామ పరిధిలోని సలీమ్ గార్డెన్ని సందర్శించారు, అక్కడ సమాచారం ప్రకారం, ఆవు మరియు ఎద్దు కొవ్వులతో కృత్రిమ వంట నూనె చట్టవిరుద్ధంగా తయారు చేయబడుతోందని సమాచారము. ఇద్దరు మధ్యవర్తుల సహాయంతో, అతను ఆ ప్రదేశానికి వెళ్లి 200 లీటర్ల చొప్పున ఉన్న 42 ఆయిల్ డ్రమ్స్ ను మరియు 5 ఖాళీ బారెల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. పంచనామా ద్వారా వస్తువులన్నింటిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకొబడిన అన్నింటిని వైద్య విశ్లేషణ కోసం పంపారు. ఆ ప్రాంగణంలో కనిపించిన కృష్ణయ్య అనే వ్యక్తి సాక్షిగా చూపబడ్డాడు మరియు , తాను పదేళ్ల నుంచి సదరు స్థలంలో పనిచేస్తున్నట్లు తెలిపాడు. సలీమ్ గార్డెన్ యజమాని బంధువు

అయిన హైదరాబాద్ నివాసి మహ్మద్ అహ్మద్ (ఏ2) అక్రమంగా నూనె తయారీ వ్యాపారంలో పాల్గొనుచున్నాడు.

3. దర్యాప్తు ప్రకారం, ఈ పిటిషనర్ను తేదీ 17.03.2018 న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పట్టుకున్నారు. అతను A2, మొహమ్మద్ అహ్మద్ ఖురేషితో పాటు కృత్రిమ వంటనూనె తయారీలో ఉన్నానని ఒప్పుకున్నాడు. వెదకి , స్వాధీనం చేసుకున్న తేదీన A2 తినదగిన వంటనూనెను తయారు చేస్తున్న వ్యక్తిగా గుర్తించబడింది. తేదీ 23.05.2018న A2 ని కూడ అరెస్టు చేశారు. ఈ పిటిషనర్ మరియు A2 స్నేహితులని, రోజువారీ కూలీ కార్మికులను నియమించుకుని కృత్రిమ నూనెను తయారు చేయడం ప్రారంభించినట్లు విచారణలో తేలింది.

4. వెదకి స్వాధీనం చేసుకున్న దాదాపు రెండున్నర సంవత్సరాల తర్వాత పిటిషనర్ ను నిందితుడిగా ఎందుకు చూపించారు అనే దానికి ఎటువంటి కారణాలు లేవని పిటిషనర్ తరఫున హాజరైన న్యాయవాది విన్నవించారు. పిటిషనర్ చేసిన ఒప్పుకోలు తప్ప, పిటిషనరుకు ఆరోపించబడిన వంటనూనె తయారీతో సంబంధం ఉన్నట్లు నిర్ధారించడానికి దర్యాప్తు సమయంలో ఏమీ స్వాధీనం చేసుకోలేదు లేదా ఏది సేకరించలేదు.

5. మరోవైపు, ఆ నూనె మానవ వినియోగానికి హానికరం అని ప్రతివాదుల తరఫున వాదించారు. పరీక్ష మరియు నివేదిక కోసం నమూనాలు పంపబడ్డాయి మరియు ఇది మానవ వినియోగానికి హానికరం అని నివేదిక వచ్చింది.

6. రికార్డు నుండి చూస్తే, ఆ ప్రాంగణాన్ని వెతికిన సమయంలో దొరికిన ఏకైక సాక్షి, ఆ గార్డెన్ లో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ కృష్ణయ్య మాత్రమే. మిగతా సాక్షులు పోలీసు సిబ్బంది, వారు ప్రాంగణంలో శోధన మరియు స్వాధీనం సమయంలో ఉన్నారు మరియు పిటిషనర్ మరియు మరొక నిందితుడి నేరాంగీకారం సమయంలో కూడా చేశారు.

7. ఈ పిటిషనర్ సదరు ప్రాంగణానికి యజమాని అనేది కేసు కాదు. ప్రాంగణ యజమానిని కూడా విచారించలేదు. పిటిషనర్ను ఏ విధంగానైనా ప్రాంగణంతో పోలీసులు అనుసంధానం చేయనట్లయితే, క్రిమినల్ ప్రాసిక్యూషన్ ను కొనసాగించలేము. పిటిషనర్ ఆ స్థలాన్ని యజమాని నుంచి అద్దెకు తీసుకుని అక్రమంగా తయారీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు నిర్ధారించడం దర్యాప్తు సమయంలో పోలీసుల బాధ్యత. ప్రాంగణాన్ని ప్రత్యేకంగా మరియు స్పృహతో స్వాధీనంలో ఉంచుకున్నట్లు చూపితే తప్ప , ఆరోపించిన సంఘటన జరిగిన దాదాపు 2½ సంవత్సరాల తర్వాత

తీసుకున్న నిందితుడి ఒప్పుకోలు ఆధారంగా మాత్రమే, ప్రాంగణంలో దొరికిన నూనె తయారీలో పిటిషనర్ పాల్గొన్నట్లు ఆరోపించడానికి అధికారం లేదు.

8. వెదకి స్వాధీనం చేసుకున్న తేదీన కూడా, ఒంటరి సాక్షి ఈ పిటిషనర్ను ప్రాంగణాన్ని అద్దెకు తీసుకున్న వ్యక్తిగా పేర్కొనలేదు. పిటిషనర్ ప్రాంగణానికి యజమాని అనేది ప్రాసిక్యూషన్ కేసు కాదు.

9. దీపక్ భాయ్ జగదీశ్చంద్ర పటేల్ వర్సెస్ గుజరాత్ రాష్ట్రం [(2019) 16 ఎస్. సి. సి. 547] కేసులో నివేదించిన తీర్పులో, గౌరవనీయమైన సుప్రీం కోర్టు, నేర విచారణలో అభియోగాన్ని నమోదు చేయడానికి ఆధారం నిందితుడి నేరాంగీకారం కాదని ఉండరాదని పేర్కొంది.

10. ఆరోపించబడిన హానికరమైన వంటనూనె తయారీతో పిటిషనర్ కు సంబంధం ఉందని ఆరోపించిన ఒప్పుకోలు తప్ప దర్యాప్తు సమయంలో సేకరించిన సాక్ష్యం ఏమీ లేదు.

11. ఫలితంగా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, షాద్ నగర్ కోర్టులోని C.C.No.147/2018 లో పిటిషనర్/A1 విరుద్ధంగా ఉన్న విచారణలు ఇందుమూలంగా రద్దు చేయబడ్డాయి.

12. క్రిమినల్ పిటిషన్ అనుమతించబడింది.